# భారతీయ జనతా పార్టీ

## జాతీయ మండలి సమావేశం

మార్చి 2-3, 2013

టల్కటోరా స్టేడియం, క్రొత్త ఢిల్లీ

## <u>ఆర్థిక తీర్మానం</u>

**ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల), లంచగొండితనం యు.పి.ఏ. ప్రభుత్వం యొక్క చిహ్నాలుగా మారాయి. ఆర్థికవేత్త ప్రధాన మంత్రిగా దేశ ఆర్థికవ్యవస్థకి నాయకత్వం వహిస్తున్న సమయంలో ఆర్థికవ్యవస్థ ఆరోగ్య పరిస్తితిని తెలిపే అన్నీ అంశాలూ దిగజారడం దేశాన్ని అపకీర్తికిలోను చేసింది.** భారత ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం కావడం, సామాన్యుడిపై ఎనలేని భారాన్ని మోపడం గురించి బీజేపి తమ తీవ్ర చింతను వ్యక్తం చేస్తున్నది. ఈ పనితీరులో చేతకానితనం, నిర్ణయాల్లో వెలితి, సరైన దృక్పదం లేకపోవడానికి కాంగ్రెస్ దోషి అని బీజేపి భావిస్తున్నది.

## <u>బలిష్టమైన ఆర్థికవ్యవస్థను వెనుతిప్పారు – మొదిటికోచ్చిన గొంగళి</u>

బీజేపి నాయకత్వంలోని ఎన్.డి.ఎ. కి 1998లో ఉత్తరాదికారం సంక్రమించినపుడు ఆర్థికాభివృద్ధి 4 శాతం ఉండేది, కానీ భారత దేశాన్ని ఆర్థిక మహాశక్తిగా చేయాలనే దీక్షతో, అది ఆర్థికవ్యవస్థను అధిక అబివృద్ధి క్రమంలో పెట్టింది. శ్రీ అటల్ బిహారీ వజ్పాయీ గారి ముందుచూపు కలిగిన నాయకత్వంలో భారత దేశం కొన్ని దశాబ్దాలలో మొదటిసారి 2004 అభివృద్ధి ఎనిమిది శాతానికి మించిన, అంటే 8.25 శాతం ప్రగతిని, బీజేపి ప్రభుత్వం అధికారం కోల్పోయిన ఆ సంవత్సరంలో, సాధించింది.

కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం ఆర్థికాభివృద్ధిలో, బలపడడంలో అంతకంటే మంచి ప్రారంభాన్ని ఆసించగలిగిన పరిస్తితి అప్పుడు లేదు. వేగవంతమైన అభివృద్ధిపథం, ఆరోగ్యవంతమైన విదేశీ వ్యాపార

లావాదేవీలు, వాటికి తోడు అదుపులో ఉన్న ధరలు, తక్కువ వడ్డీ రేట్లు ఇంకా ఎక్కువ అభివృద్ధిని, నిలకడను సాధించడానికి సోపానాలు అయ్యాయి.

కానీ, ఘోరమైన విషయం ఏంటంటే, కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పేనుత్రిప్పడానికి పూనుకోన్నది. **10 శాతం ఆర్థికాభివృద్ధిని, 5 శాతం ద్రవ్యోల్బణాన్ని సాధించడం పోయి, దాని తోమ్మిదేండ్ల పాలనలో దానిని సరిగ్గా తలక్రిందులు చేసింది – అంటే 10 శాతం ద్రవ్యోల్బణాన్ని, 5 శాతం ఆర్థికాభివృద్ధిని సాధించింది. మితమైన లెక్కల ప్రకారం చూసినా కూడా, కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం యెక్క ఆర్థిక దుర్నిర్వహణ దేశాన్ని కొన్ని దశాబ్దాలు వెనక్కి తీసుకెళ్ళింది.** ***ఈ పరస్పర విబెదాన్ని గుర్తించాల్సిన అవసరం ఉన్నది, ఎన్.డి.ఎ. అభివృద్ధి క్రమాన్ని 4 శాతం నుండి 8 శాతం పైకి తీసుకెళితే, యు.పి.ఎ. 8 శాతంకి పైబడిన అభివృద్ధిని పొంది, దానిని సరాసరి 4 శాతం దగ్గరకు చేర్చింది.***

## <u>దేశం పరిస్తితి</u>

ఆర్థికాభివృద్ధితో పాటు, ఇతర అన్నీరంగాలూ దిగజారుతున్న ధోరణిలో ఉన్నందున పరిస్తితి చింతను కలిగిస్తున్నది. మొత్తంమీద చూస్తె, పారిశ్రామిక ఉత్పత్తుల సూచిక (ఐ.ఐ.పి.) నిరంతరం తరుగుతూ, ఇప్పడు డిసెంబరు 2012లో 0.6 శాతానికి చేరింది. బొగ్గు, గనుల త్రవ్వకాలు, విద్యుత్తు, ఎరువులు, ప్రకృతిసిద్ధమైన గాసు లాంటి మౌళిక రంగాల ఉత్పత్తులు తరుగుతున్నాయి.

నిరంతరం పెరుగుతున్న ఆదాయ￾వ్యయాల్లో వెలితి క్లిష్టమైన స్థాయికి చేరింది. ఇప్పడు అది 5.3% దగ్గర ఉండగా, అది ఇంకా పెరిగినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ప్రతి సంవత్సరం బడ్జెట్టులో మొక్కుబడిగా ప్రభుత్వం దానిని తగ్గిస్తామని చెబుతున్నప్పటికీ ఇది పెరుగుతూనే ఉన్నది. **ఇదిలా ఉండగా, ఆదాయ￾వ్యయాల్లో రాష్ట్రాల ఉమ్మడి వెలితి తరుగుతుండడం విశేషం.** అలా, కేంద్ర ప్రభుత్వం ప్రధానంగాను, ఒంటరిగాను పెరుగుతున్న వెలితికి పూర్తిగా బాధ్యులు, ఆ బాధ్యతను ఆధారంలేకుండా నయినా రాష్ట్రాలతో పంచుకోవాలనుకోవడం తప్పిదమే అవుతుంది.

**బీజేపి నాయకత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం చారిత్రాత్మకమైన ఆర్థిక చట్టాన్ని – ఎఫ్.ఆర్.బి.ఎం యాక్టు – ఉనికిలోకి తెచ్చింది, దానిప్రకారం ఆదాయ￾వ్యయాల్లో వేలితి 3% కి దిగువన ఉండాలి. పరస్పర విరుద్ధంగా**

**ఉండే విషయం ఏమిటంటే, కాంగ్రెస్ నాయకత్వంలో ఉన్న కేంద్ర ప్రభుత్వమే ఈ ప్రతినని పట్టించుకోని వైఖరిని అవలంబిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్.ఆర్.బి.ఎం లక్ష్యాలను చాలావరకు సాధించాయి, అది వారి ఆదాయ వ్యయాల లెక్కల్లో బయట పడుతున్నది.**

విదేశీ లావాదేవీల్లో వెలితి (సి.ఎ.డి.) ఎక్కువగా చింతించాల్సిన విషయం, ఎందుకంటే అది ఒర్వదగిన స్థాయికంటే ఎక్కువలో దేశ గరిష్ట ఉత్పత్తులలో 5.4% వద్ద ఉన్నది. ఈ పరిస్థితికి ఒక ప్రదాన కారణం పొదుపు, పెట్టుబడుల నిష్పత్తి రెండూ తరగడం వలన జరిగింది, అది ఆర్థికవ్యవస్థ ఎదుగుదలను దెబ్బతీయడమే కాకుండా, దురదృష్టవశాత్తూ సి.ఎ.డి. ని, ఆర్థిక మాంద్యాన్ని పెంచాయి. వాటికి తోడు సి.ఎ.డి. ని పూడ్చడంకోరకు, ప్రభుత్వం యెక్క స్వల్పకాల రుణాలు వేగంగా పెరగడంతో పరిస్తితి ఇంకా క్షీణించింది. **ఈ పరిస్తితినే ముందు తరాలవారి వనరులను మన అప్పులు కట్టేందుకు వాడుకొనే చందంగా ఉన్నదని ఏ ఆర్థికశాస్త్ర విధ్యార్థికైనా తెలుసు.**

నిరంతరం పెరుగుతున్న సి.ఎ.డి., ఆర్థికమాంద్యం రెండూ కలిపి మన రూపాయ విలువను కనీవినీ ఎరుగని రీతిలో గత 12 నెలల కాలంలో 20% తగ్గడానికి కారణమయ్యాయి. దీనితో పోలిస్తే ఎన్నో ఇతర దేశ ద్రవ్యాలు యు.ఎస్.డాలర్ తో పోలిస్తే బలోపేతం అయ్యాయి.

భారత దేశం యెక్క బాహ్యరుణాలు 30% పెరిగి 260 బిలియన్ డాలర్ల నుండి 340 బిలియన్ డాలర్లకు చేరాయి. **భారత చరిత్రలో బాహ్య రుణాలు విదేశీమారక ద్రవ్యం కంటే తక్కువగా ఉండడం ఇదే మొదటిసారి.**

అంతర్జాతీయముగా పరపతిని తగ్గిస్తారనే బెదిరింపుకు స్పందిస్తూ ప్రభుత్వం తొందరపాటులో ఎన్నో రంగాల్లో ధరల పెరుగుదలను ప్రోత్సహించే చాలా నిర్ణయాలను తీసుకొన్నది, దానికితోడు ప్రణాళికా నిధులను కూడా తరిగారు. ఈ తిరోగమన విధానాలను బీజేపి ఖండిస్తున్నది.

రూపాయి ప్రమాణములో ఉన్న ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు (ఎఫ్.డి.ఐ.) గత త్రైమాశికములో 43% పడిపోయాయి, అదికూడా ఐకియా అనే విక్రయ సంస్థ కోరిక మేరకు విక్రయ సంస్థల్లో 30% కొనుగోలు నిబంధనలను సడలించిన తరువాత. మనము ఎటువంటి ఇబ్బందికరమైన పరిస్తితిలో ఉన్నామంటే మనదేశ పెట్టుబదిదారులు కూడా విదేశీఅవకాశాలపై మొగ్గు చూపుతున్నారు. ***2000వ సంవత్సరంలో విదేశాలలో***

***పెట్టిన దేశ పెట్టుబడులు, మనదేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 10% ఉండెను. అదే 2011-12 కాలంలో 50%గా ఉండెను.***

*ఈ పరిస్థితిని సరిదిద్దడానికి కేంద్ర ఖజానా స్పందన కూడా వికృతంగా ఉన్నది. యు.పి.ఎ. ప్రభుత్వం పన్నుల అమలు, వసూళ్ళలో దక్షతను పెంచడంపోయి, పూర్తిగా పన్నులను, ధరలను పెంచడంపై ఆధారపడి, సామాన్యుడిపై భారాన్ని పెంచింది.*

## ధరల పెరుగుదల: నిజంగా కిరాతకమైనది

యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క అతిపెద్ద విఫలత ద్రవ్యోల్బణాన్ని అదుపుచేసి ధరలను తగ్గించడంలో ఉన్నది. దురదృష్టం ఏమిటంటే, ద్రవ్యోల్బణం ప్రకృతివైపరీత్యం వలన జరగలేదు, ఇది పూర్తిగా ఈ ప్రభుత్వం మనకు చేసిన దారాదత్తం మాత్రమే. ఆహార ధాన్యాల దుర్నిర్వాహన, వాటిపంపిణీలో అవకతవకల వలన ధరలు ప్రధానంగా పెరిగాయి. దేశం మొత్తంమీద 30 మిలియన్ టన్నుల ధాన్యాన్ని గోదాముల్లో దాచాల్సి ఉంటే, 70 మిలియన్ టన్నుల పైబడా దాచడం వలన మార్కెట్టులో కొరత ఏర్పడి ధరల పెరుగుదలకు తోడ్పడింది. **పరస్పర విరుద్ధమైన విషయం ఏమిటంటే, అదనముగా ఉన్న ఆహార ధాన్యాలను మన దేశములో పోశాకాహార లోపంతో బాధపడుతున్న మిలియన్ల మంది చిన్నారులకు పెట్టకుండా, వాటిని గోదాముల్లోనే మగ్గబెట్టి, ఆ తరువాత పశువుల మేపురూపంలో లేక త్రాగుడు పదార్థాల తయారీలో వినియోగించడానికో విదేశాలకు ఎగుమతి చేయడము.**

యు.పి.ఎ. ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రయత్నంలో డబ్బు సరఫరాను తగ్గించి, బ్యాంకు వడ్డీ రేట్లను 13 సార్లు పెంచడం ద్వారా ఇప్పటివరకు డిమాండును తగ్గించడానికే పూనుకోన్నదిగాని, ముఖ్యమైన సరఫరా విధానాన్ని మెరుగు పరచడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. వంట నూనె 2003 నాటికి దిగుమతి పట్టీలోనేలేదు, కానీ దానిని ఇప్పుడు 10 బిలియన్ యు.ఎస్. డాలర్లు వెచ్చించి దిగుమతి చేసుకొంటున్నాము. ఇప్పుడు దేశ వంట నూనె అవసరాల్లో 50% ను దిగుమతి చేసుకొంటున్నాము.

ప్రజలు కనీవినీ ఎరుగని ధరలతో సతమతమవుతూ ఉంటే, వారు ఉపశమనాన్ని ఆశిస్తారు. దానిని మన్నించాల్సింది పోయి ప్రభుత్వం ఇంధన ధరల నియ్నంత్రణను ఎత్తివేసింది, అంతేగాక వాటిని మరలా పెంచి,

వాటిపై పన్నులు, సర్వీసు చార్జీలను పెంచింది. డీసల్ ధరలను ఒకేసారి లీటరుకు రూ. 5 పెంచి, ఆతరువాత రూ. 10, నెలకి 50 పైసల చొప్పున పెంచింది. ప్రభుత్వం టోకుగా వాడేవారిని ఒక వర్గంగా చేసి, ఒకేసారి వారి ధరను రూ. 11 చొప్పున పెంచింది. బడ్జెట్టు ప్రవేశపెట్టిన 48 గంటల్లో ప్రభుత్వం పెట్రోలు ధరను లీటరుకు రూ. 1.50, డీసలు ధరను రూ. 1.25 చొప్పున పెంచారు. పునాది వర్గాల పరిస్థితులను విస్మరించి ప్రభుత్వం వంట సిలిండర్లను నియంత్రించాలని నిర్ణయించింది, కొంత గందరగోళం తరువాత వెనుక ద్వారం గుండా ధరను పెంచింది. ఈ చేష్టల వలన అన్నీ వస్తువుల ధరలూ పెరగడంతో పాటు రవాణా ఖర్చులు కూడా పెరుగుతాయి. ప్రపంచ అనుభవంలో తెలుసుకొన్నది ఏమిటంటే నిత్యావసర వస్తువుల్లో ముందస్తు వ్యాపారం (ఫార్వార్డ్ మార్కెట్) ధరల పెరుగుదలకు తోడ్పడుతుండని. అయినప్పటికీ ప్రభుత్వం దానిని విస్మరించింది.

ద్రవ్యోల్బణం కార్మికులు, మధ్య తరగతి వారి వేతనాలను తగ్గిస్తుంది, ముఖ్యంగా వాటిని ధరల పెరుగుదలతో కూర్చనందున. అది జీవన శ్రవంతిని కూడా వ్యతిరేకంగా ప్రభావితం చేయడం వలన, జీవనభారం పెరుగుతుంది. ద్రవ్యోల్బణం వలన చాలా కష్టమైన నిర్ణయాలను తీసుకోవలసిన అవసరం వస్తుంది, అందువలన స్త్రీలు ఎక్కువగా బాధ పడుతారు. **అది ఆస్తులను పేదలనుంది ఇతరులకు బదిలీ అయ్యేట్టు చేస్తుంది కాబట్టి దీనివలన సాంఘిక ఆర్థిక న్యాయం తలక్రిందులవుతుంది.**

**సామాన్యుడు కనీవినీ ఎరుగని ఆర్థిక భారానికి లోనవుతున్నందున ప్రభుత్వం అది నిర్ణయించే అన్నీ వస్తువుల ధరలను. అంటే పెట్రోలు, డీసల్, గాసు, రైలు చార్జీలు, ఇతర సదుపాయాల ధరలను వెంటనే తగ్గించాలని బీజేపి డిమాండు చేస్తున్నది.**

యు.పి.ఎ. ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా 50 మిలియన్ల కార్మికులు, ఉద్యోగులు రెండు రోజులు దేశవ్యాప్త సమ్మె చేసినపుడు ఈ భారం ఇంకా స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వానికి వేతనాలు, ధరలకు సంబంధించిన విధానంగానీ, హేతుకమైన సరఫరా వ్యవస్థపై అవగాహనగానీ లేదు. **ఉద్యోగాలు, వేతనం, సాంఘిక సంక్షేమ మద్దతు ఎవరికైతే ఇప్పుడు అందుబాటులో లేదో వారికి అందచేయాలని బీజేపి డిమాండు చేస్తున్నది.**

## దోపిడీ కొనసాగుతూనే ఉన్నది

లంచగొండితనం కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ ప్రభుత్వానికి పర్యాయపదంగా మారింది. అతి గౌరవనీయుల కోసం కొన్న హెలికాప్టర్ల కుంభకోణం, రైతులకు వ్యవసాయ ఋణాల మాఫీ కార్యక్రమంలో అవకతవకలు ప్రభుత్వం యొక్క కుంభకోణాల జాబితాలో క్రొత్తగా చేరినవి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, హెలికాప్టర్ లావాదేవీలతో లబ్ధిపొందే ఇటాలి లంచాలమాట వినగానే ముడుపులు అప్పచెప్పిన వారిని వెంటాడితే, కుంభకోణం వలన నష్టపోయిన భారత దేశం లంచాలు పుచ్చుకొన్న వారిని కనిపెట్టేందుకు సిద్ధంగా లేదు. ఆ కుటుంబం అని పేర్కొన్న విషయంపై ఇంకా రహస్యం తొలగలేదు. ప్రభుత్వం ఈ విషయంలో సి.బి.ఐ. విచారణకు ఆదేశించింది, కానీ దాని కోర్టు పర్యవేక్షణకు ససేమిరా అంటున్నది. సి.బి.ఐ. ఇప్పటికీ ఎఫ్.ఐ.ఆర్. ను నమోదూ చేయలేదు, లెటర్ రిగోతరీ ని విడుదలా చేయలేదు. అది జే.పి.సి. కి మొగ్గు చూపడం ముఖ్యంగా అది నేరపరిశోధనా చేయలేదు, ఒక నిర్ణయానికీ రాలేదు కాబట్టే. అది ప్రభుత్వంపై అనుమానాలకు దారి తీస్తుంది, లంచాగొండిలను పట్టుకొని శిక్షించాల్సింది పోయి, మసిపూసి మారేడుకాయ చేసి లంచాలు పుచ్చుకొన్న వారిని కాపాడడమే దానికి ప్రాధాన్యము అనే అనుమానాలు రేపింది.

రైతులకు ఋణాలమాఫీ పథకంలో చాలా పెద్ద అవకతవకలు జరిగాయని సి.ఎ.జి. వెలుగులోకి తెచ్చింది. ఆ పథకాన్ని తప్పుగా అమలుచేయడం వలన 34 లక్షల మంది యోగ్యులైన రైతులకు ఆ లబ్ది లభించలేదు. దానికి బదులుగా 24 లక్షల మందికి పైగా యోగ్యులు కానివారు దీనిలో పూర్తి లబ్ది పొందారు. **లంచగొండితనం కూడా ధరల పెరుగుదలకి దారి తీస్తుంది, నిజమైన పెట్టుబడులను నీరుగారుస్తుంది, ఆర్థికమాంద్యం పెరగడానికి తోడ్పడుతుంది. ఆ కుంబకోణాలను కప్పిపెట్టే ఉద్దేశంతో ప్రభుత్వం ఒక పథకం ప్రకారము సి.ఎ.జి. పై దాడిచేస్తూ పి.ఎ.సి. కార్యక్రమానికి ఆటంకం కలిగించింది. ఈ రెండు కుంబకోణాలను కోర్టు పర్యవేక్షణలో పరిశోధించలి, అంతేగాకుండా యోగ్యులైన రైతుల ఋణాలు మాఫీ చేయాలని బీజేపి కోరుతున్నది.**

## పాలనలో లోపం

***కుంటిసాకులు చెప్పడంలో యు.పి.ఎ. ప్రభుత్వం దిట్ట, అది తమ అంతర్గత విఫలాలకు నిరంతరం బయట కారణాలను సూచిస్తుంది.*** దాని విధానాలలో ఊగిసలాట, నిర్ణయాలు లేకపోవడం, పాలనలో లోపం ఇప్పుడున్న పరిస్తితికి కారణాలు. కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. దేశ ప్రకృతి వనరులను ధరకట్టకుండా లేక అతి తక్కువ ధరకు పెద్దఎత్తున పంచిపెట్టింది, దానివలన సామర్థ్యానికి తగినంత ప్రభుత్వాదాయం

గడించలేకపోయింది. బొగ్గు, స్పెక్ట్రం అమ్మకాలు దీనికి ఉదాహరణలు. బొగ్గు కేటాయింపులను బదులుగా, తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేసేట్టు కూడా కోరలేదు. అందువలన అవి బ్రహ్మాండమైన కుంబకొణాలుగా పిలవబడుతున్నాయి.

**అనిర్ణయం అనేది ఆర్థిక వ్యవస్థలో అన్నీ రంగాల్లో విరివిగా కనబడుతున్న విషయం. విద్యుత్ ఉత్పాదక కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరాను పర్యవేక్షించేందుకు ప్రధాన మంత్రి ఒక కమిటీని నియమించారు, కానీ అది ఇంకా దానిని సాధించవలసి ఉన్నది. పెట్టుబడులను త్వరితగతిన ఆమోదాలు ఇచ్చేందుకు జాతీయ పెట్టుబడుల మండలిని (ఎన్.ఐ.బి.) స్థాపించేందుకు ఆయన సిద్ధపడ్డారు, కానీ కాంగ్రెస్ పార్టీలోని ఆయన రాజకీయ యజమానులు దానిని త్రిప్పికోట్టారు. చివరుకి, ఆయన పెట్టుబడులపై కేబినేట్ కమిటీకి సరిపెట్టుకోవలసి వచ్చింది. గతనాలుగు నెలల్లో అది చాలా తక్కువ ప్రాజెక్టులను మాత్రమే ఆమోదించగలిగింది. ప్రధాన మంత్రి గారి కలగామిగిలిన రెండు సరకు రవాణా ప్రాజెక్టులు ఇంకా త్రిశంకు స్వర్గంలోనే ఉండిపోయాయి, ఆయన ప్రతిపాదించిన పూర్తికాని ప్రాజెక్టులను త్వరితంగా అమలుచేయాలనే ప్రతిపాదన కూడా ఇంకా మొదలే కాలేదు. చాలా ప్రాజెక్టులకు సంబంధించిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు ఇంకా కొలిక్కి చేరలేదు. డబ్బు చెట్లకు కాయదు, అని ఆయన చెప్పడం ప్రదానమంత్రి యొక్క చేతగానితనానికి పరాకాష్ట.**

ప్రభుత్వం, పాలక పార్టీలలో తాండవమాడుతున్న కలవరం, అంతరంగిక పరస్పర విరుద్ధ భావనలు ఈ ఆర్థిక సంక్షోభానికి కారాణాలు. దానిని ప్రణాళికా సంఘం, జాతీయ సలహా మండలి (ఎన్.ఐ.ఎ.) విడుదల చేసే విరుద్ధమైన ప్రకటనలలో మనము చూడవచ్చు; అదే విధంగా ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్.బి.ఐ. లు పరస్పర విరుద్ధమైన ధోరణుల్లో వ్యవహరిస్తున్నారు. ఈ ధోరణి గత సంవత్సరం బడ్జెట్టులో వెనుక జరిగిన వ్యాపార లావాదేవీలపై పన్నులను (జి.ఎ.ఎ.ఆర్) ప్రకటించడం, తరువాతే దానిని ఉపసంహరించడం, వాయిదా వేయడంలో కూడా కనిపించింది.

## బీజేపి నాయకత్వంలోని ఎన్.డి.ఎ. కి, యు.పి.ఎ. కి మధ్య పోటీ

ఎన్.డి.ఎ. కాలములో మౌళిక సదుపాయాల అభివృద్ధికి పాటుపడింది, కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన యు.పి.ఎ. యొక్క ముందుచూపులేని పాలనవలన గత పదేన్ల్లగా వెనకపడింది. ఎన్.డి.ఎ. పాలనలో రోజుకు 11 కి.మీ. ల రహదారుల నిర్మాణం జరిగేది. ఇప్పుడది రోజుకు మూడు కి.మీ. ల చొప్పున నత్త నడక నడుస్తున్నది, అదికూడా రోజుకు 22 కి.మీ. ల చొప్పున కడతామని హామీ ఇచ్చిన తరువాత.తూర్పునుండి పడమరకి, ఉత్తరం నుండి దక్షిణానికి నిర్మించే రహదారులు ఇంకా కలగానే మిగిలి ఉన్నాయి. గ్రామీణ రోడ్ల పథకం కూడా కుంటుపడింది.

పదకొండవ పంచవర్ష ప్రణాళికలో 78,000 మెగావాట్ల (ఎం.డబ్ల్యు.) క్రొత్త విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకొంటే, 54,000 ఎం.డబ్ల్యు. ని మాత్రమే సృష్టించారు. మౌళిక వనరుల రంగాలైన రైలు, ఓడ రేవులు, ఆయిల్గాసు రంగాల పనితీరుకూడా చెప్పుకోదగ్గట్టు లేదు. ఎన్.డి.ఎ. హయాము నాలుగేన్లలో క్రొత్తగా 40 మిలియన్ల కుటుంబాలకు గాసు సరఫరాను అందచేసింది, అయితే యు.పి.ఎ. తమ తొమ్మిదేండ్ల పాలన తరువాత ఆ సంఖ్యను ఇంకా చేరాల్సి ఉన్నది. రాజకీయ పెత్తందారుల దుర్వినియోగం, దుర్నిర్వాహన వలన కలిగిన నష్టాల మూలంగా ఎం.టి.ఎన్.ఎల్., బి.ఎస్.ఎన్.ఎల్., ఎన్.టి.పి.సి. లాంటి ప్రభుత్వరంగ సంస్థలు పెద్ద సమస్యలను ఎదుర్కొంటున్నాయి. దీనివలన దేశంలో గరిష్ఠ పెట్టుబడులు తరిగాయి.

**యు.పి.ఎ. దేశానికి ఇప్పటివరకు ఉద్యోగాలు లేని** అభివృద్ధిని ప్రసాదించింది. బీజేపి నాయకత్వంలోని ఎన్.డి.ఎ. దాని హయాములో 12 మిలియన్ల ఉద్యోగాలను సృష్టిస్తే, యు.పి.ఎ. కేవలం 2 మిలియన్ల ఉద్యోగాలను సృష్టించింది. ప్రభుత్వం యొక్క పతాక పథకం ఎం.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. ఒక సాంఘిక సంక్షేమ పథకమేగాన, అది ఉద్యోగాలు సృష్టించే పథకం కాదు. ఈ గడ్డు పరిస్తితులను అధిగమించాలంటే దేశంలోని అన్నీ రంగాలలో వ్యవస్తీకృత మార్పులను చేయాలి, అది కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వంతో కానిపని.

**యు.పి.ఎ. ప్రభుత్వం పేదరికాన్ని తగ్గించే విధానం ఉపాది కల్పించడం, పేదలను శక్తిమంతులను చేయడం మాత్రం కాదు. శక్తిమంతులను చేయడం అనేది ఉత్పత్తి సాధకం అయ్యి, ఎక్కువకాలం మనగలిగేట్టు చేస్తుంది, కానీ ఉపాదికల్పన అనేది ఎప్పటికీ ప్రజలను ప్రభుత్వంపై ఆధారపడేట్టు చేస్తుంది.**

## రైతుల బాధలు

దేశంలో 60% మంది జనాభాకి జీవనోపాది కల్పిస్తున్న వ్యవసాయరంగం విపత్తును ఎదుర్కొంటున్నది. పెరుగుతున్న ఆత్మహత్యలు ఈ విపత్తుకు ఒక సూచిక మాత్రమే. యు.పి.ఎ. పాలనలో వ్యాపార సంబంధాలు ఎప్పుడూ రైతుకు వ్యతిరేకంగానే ఉన్నాయి. పంటకు నిజంగా లాభసాటి ధరలు అనే వారి హక్కును నిరంతరం త్రోసిపుచ్చారు. కనిష్ట మద్దతు ధర (ఎం.ఎస్.పి) లెక్కలు ఎప్పుడూ సరిగ్గా ఉండవు, వాస్తవాలకు దూరంగా ఉంటున్నాయి. ఎన్.డి.ఎ. హయాములో లాభసాటి ధరలను నిర్ణయించే సూత్రాన్ని తయారు చేయమని స్వామినాథన్ కమిషన్ ను నియమించింది, అది ఇప్పుడున్న ఎం.ఎస్.పి. కి 50% పైబడా ఉండాలని సూచించింది. యు.పి.ఎ. ప్రభుత్వం ఈ సూత్రాన్ని ఎల్లప్పుడూ తిరస్కరిస్తూ, రైతులకు లాభసాటి ధరలను నిరాకరించారు.

ఎం.ఎస్.పి. ని చాలా పెంచామని యు.పి.ఎ. ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. కానీ నిజానికి, ఎం.ఎస్.పి. కంటే సాగుకు పెట్టే పెట్టుబడులు ఎక్కువగా పెరిగాయి. దానివలన ఎం.ఎస్.పి. కి, సాగు పెట్టుబడులకు మధ్య ఉన్న వ్యత్యాసము (అదే రైతుకి లాభం) తగ్గుతూఉన్నది. రైతులు తమ ఫలసాయాన్ని తీసుకొచ్చినపుడు చాలా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు పనిచేయడం లేదు. చాలా ప్రాంతాల్లో ప్రభుత్వం సరైన మోతాదులో గోనే సంచులను అందచేయక పోవడం వలన పంటనష్టం పెరిగింది.

వ్యవసాయ ఖర్చులు మరియు ధరల సంఘం (సి.ఎ.సి.పి.) యొక్క సరిక్రొత్త లెక్కలు రైతుల లాభాలు తరగడానికి ఒక ఉదాహరణ. **ఎం.ఎస్.పి., సాగు పెట్టుబడుల మధ్య వ్యత్యాసం (అంతే లాభాలు) 2010-11 లో 35% ఉండగా అది 2012-13 నాటికి 8% కు చేరింది. గోదుమలకు ఈ వ్యత్యాసం గత మూదేన్లలో 33% నుండి 13% కు పడిపోయింది.** విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు, డీసల్, విద్యుత్, నీరు, అన్నింటి ధరలూ పెరిగిపోయాయి. రైతులు నష్టపోతున్నా పోరాడాల్సిన పరిస్తితి ఏర్పడింది. **యు.పి.ఎ. ప్రభుత్వం కొనసాగిస్తున్న దోపిడీ విధానం ఉత్పత్తిదారులైన రైతులకు లాభససాటి అయిన ధరలను ఇవ్వడం లేదు, కానీ మరోపైపు వినియోగదారులు మాత్రం వ్యవసాయ ఉత్పత్తులకు దీనికంటే చాలా ఎక్కువ ధర కట్టవలసి వస్తున్నది.**

లాభసాటి ధరలను నిర్ధారించేందుకు నియమించిన స్వామినాథన్ కమిటీ సూచించిన సూత్రాన్ని వెంటనే అమాలు చేయాలని, ఎన్.డి.ఎ. ప్రభుత్వం ప్రారంభించిన నికరమైన కనిష్ట ఆదాయం గారంటీ పథకంను పున:ప్రారంభించాలనీ, బీజేపి డిమాండు చేస్తున్నది.

కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం అనుసరిస్తున్న ఇటువంటి వ్యవసాయ విధానాలు ముందుముందు తీసుకొచ్చే అపాయాలను గురించి బీజేపి హెచ్చరిస్తూ, గత కొన్ని దశాబ్దాలుగా భారత దేశం ఆహార భద్రతలో సాధించిన లాభాలను పేనుత్రిప్పనుంది, అని అన్నది.

యు.పి.ఎ. ప్రభుత్వం తలపెట్టిన ఎరువుల రంగంలో పోషక పదార్థాల రాయితీ పథకం (ఎన్.బి.ఎస్.) వలన రాయితీలేని ఎరువులధరలను ఆకాశాన్నంటేట్టు చేసి, ఆ పథకం యెక్క ఆశయాన్ని దెబ్బతీసింది. యూరియా కాని ఎరువుల ధరలు ఆకాశాన్నంటినందున అందరూ యూరియాను అవసరానికి మించి వాడడం జరిగింది. ఎరువుల సరఫరా తగినంతగా లేనందున, దొంగవ్యాపారం మొదలయ్యింది. ప్రతి సంవత్సరం రైతులు దీనికి వ్యతిరేకముగా వందలాది ప్రాంతాలలో ప్రదర్శనలు చేస్తున్నారు.

ప్రభుత్వం మన వానలమీద ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిలబెట్టగలిగిన పునాది అయిన సాగునీటిని పూర్తిగా విస్మరించింది. 1989లో డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రణాళికా సంఘం లో ఉన్నప్పుడు, గత కొన్నేన్లుగా పంటలు విరివిగా పండడాన్ని చూపిస్తూ సాగునీటి పథకాలకు కేటాయింపులను తగ్గించింది. ఈ దిక్కుమాలిన నిర్ణయం వలన ఇప్పుడు దేశం సాగునీటి ప్రాజెక్టుల్లో 20 ఏండ్లు వెనక పడింది, అది దేశ వ్యవసాయ రంగానికి తీరని నష్టాన్ని కలిగించింది.

## కరువు, సమయోచితంగాని వర్షాలు

కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, మధ్య ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, రాజస్థానుల్లో ఎక్కువభాగం తీవ్ర కరువును ఎదుర్కొంటూ ఉన్నాయి. దేశంలో 100 కంటే ఎక్కువ జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పంటలకు నష్టం జరిగింది. అప్పులు పెరుగుతున్నాయి. రైతులు గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నారు. నీటి కొరత వలన మంచి నీటి సమస్య ఏర్పడింది, దీనివలన కొన్ని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు కూడా మూయవలసి వచ్చింది.

నీరు, పశుగ్రాసం కరువైనందున బహిరంగ పశు శిభిరాలు ఏర్పాటు చేయవలసి వస్తున్నది. పల్లె ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ మందగించింది, కేంద్ర ప్రభుత్వం రైతులకు వెంటనే మద్దతును ఇవ్వడంలో విఫలమైనది.

జనవరి, ఫిబ్రవరి నెలల్లో సమయోచితంగాని వర్షాలు, చలికాలం ఎక్కువ రోజులు మనడంతో ఉత్తర భారతంలో పంటకు వచ్చిన పొలాలు తీరని నష్టానికి గురయ్యాయి. దీనివలన రబీ పంటల రాబడికి విఘాతం ఏర్పడింది, రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యే అవకాశం ఉన్నది.

**దెబ్బతిన్న రైతుల రుణాలను మాఫీ చేయాలని, కరువుకు దెబ్బతిన్న రాష్ట్రాలకు తగు సహాయాన్ని అందచేయాలనీ, బీజేపి కోరుతున్నది.**

## జాతీయ అభివృద్ధికి బీజేపి నాయకత్వంలోని ఎన్.డి.ఎ. తోడ్పాటు

వ్యవసాయ రంగంలో ఊహించని ప్రగతి, మొత్తంమీద అభివృద్ధి పథంలో కొనసాగడం, ప్రజావసరాలకు అనుగుణంగా సంస్కరణలను అమలు చేస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వాలు బీజేపికి గర్వకారణము.

***దేశ వ్యవసాయ రంగం 3.5% పెరుగుతున్నదని, రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ కేంద్ర ప్రభుత్వాన్ని అబినందించారు, తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే, బీజేపి, ఎన్.డి.ఎ. పాలిత రాష్ట్రాలలో వ్యవసాయాభివృద్ధి జాతీయ సగటు కంటే రెండింతలు.***

కాంగ్రెస్ పార్టీ దాని రాజకీయ పావులను ఆహార భద్రత, ప్రత్యక్ష ధన బదిలీ పథకాలపై పెట్టింది. ఛత్తీస్ గర్ ప్రభుత్వం ఇప్పటికే దానిపై చట్టంచేసి, దానిక్రింద 90% రాష్ట్ర ప్రజలకు భద్రతను కల్పిస్తున్నది. ఈ విజయవంతమైన పద్ధతిని, దాదాపు పూర్తి జనాభాకు లబ్ది కల్పించడాన్ని అందరూ పొగుడుతున్నారు. చాలా ఎన్.డి.ఎ. రాష్ట్రాలు ప్రత్యక్ష ధన బదిలీ పథకాన్ని విద్యార్థులకు స్కాలర్షిప్పులు, పెన్షన్, చాలా సాంఘిక సంక్షేమ పథకాల లబ్దిదారులకు అమలు చేస్తున్నాము.

***బీజేపి, ఎన్.డి.ఎ. పాలిత రాష్ట్రాలు ఎక్కువ అభివృద్ధిని సాధించడంలోను, సుపరిపాలనా దక్షతలోను ఇతర రాష్ట్రాలకు నిదర్శనగా నిలిచింది. మన దేశం*** 5% ***అభివృద్ధిని సాదిస్తున్నదంటే, అది ఎన్.డి.ఎ. పాలిత రాష్ట్రాలు సగటున*** 10% ***అభివృద్ధిని నిలకడగా సాధిస్తున్నందున జరుగుతున్నది.***

***కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం ఎలాగూ ఆర్థిక వ్యవస్థను నిర్వహించలేని పరిస్థితుల్లో, ఇతరులు అమలు చేసే క్రొత్త ఆలోచనలను, విజయవంతం అయిన బీజేపి, ఎన్.డి.ఎ. పథకాలను అనుసరించి అయినా, దానిని చూసి కాపీ కొట్టదమో చేస్తే దేశం బాగు పడుతుంది.***

కేంద్ర ప్రభుత్వం ఎన్.డి.ఎ. ప్రభుత్వాల పని తీరును గురించి పూర్తిగా తెలిసికూడా, వారిని గనుల విషయంలోను, ఇతర పథకాల విషయంలోనూ బెధభావంతో చూస్తుంది. ఎ.సి. లేని రేస్తారెంట్లపై క్రొత్త పన్నుల ప్రతిపాదించడం, రాష్ట్రాల పరిదిని దురాక్రమణ చేయడమే అవుతుంది.

## 2013 బడ్జెట్టు

ఫిబ్రవరి 28 నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్టు భారత ఆర్ధిక వ్యవస్థకోసం చేసింది ఏమీలేదు. అది విధానాలు, పన్నుల విషయంలో ప్రేక్షకులకోసం కొన్ని ఉపరితల మార్పులు చేసింది. పదజాలం తప్ప, బడ్జెట్టులో ఆశయం చిన్నదే. భారత పారిశ్రామిక రంగం కోసం ఏ విధానమూ తలపెట్టలేదు. వ్యవసాయాన్ని విస్మరిస్తూనే ఉన్నారు. ఈ సారి అప్పుడప్పుడూ పలికే ఊతపదం  ఆం ఆద్మీ ని కూడా సంబోధించడం మానేశారు. దానిలో ఎగుమతులను పెంపొందించేందుకు, ధరలను అదుపు చేయడం, రూపాయని బలపరచడానికి ఒక్క ప్రతిపాదన కూడా లేదు.  దేశ ఆర్థికాభివృద్ధిని 5% కు దిగజార్చిన తరువాత, యు.పి.ఏ. ప్రభుత్వం దాని ఇటీవలి బడ్జెట్టులో 9% లక్ష్యాన్ని సాధించడానికి ఒక ప్రయత్నం కూడా లేదు.

బడ్జెట్టులో ఒక హేచ్చరిక కూడా ఉన్నది. పెట్రోలు రాయితీలను రూ. 96,980 కోట్ల నుండి రూ. 65,000 కోట్లకు తగ్గించాలని ప్రతిపాదించారు. పెట్రోలు, డీసల్ ధరలను మరోసారి పెంచే అవకాశాన్ని అది సూచిస్తున్నది.

ఈ బడ్జెట్టు ఒక విధాన ప్రకటన కాదు. దీని వలన దిశలో ఎటువంటి మార్పులూ రావు. ఇది ఒక లెక్కల కార్యక్రమం, దానిలో ఖర్చులను తగ్గించిన తీరు చూస్తె దానిని ఇప్పట్లో పెంచగలిగెట్టు లేరు. ఇది అభివృద్ధికి తోడ్పడదు. పేదలు, బలహీన వర్గాలు దీనివలన ఎక్కువగా దెబ్బతింటారు.

**అతి పెద్ద ద్రోహం రాష్ట్రాలకు చేసే కేటాయింపులను** *2012 – 13***లో మార్చిన అంచనాల ప్రకారం రూ.** *60,000* **కోట్లు తగ్గించడం. ఎటువంటి చర్చా, ప్రకటనా లేకుండా దీనిని తలపెట్టడం జరిగింది.**

ఆర్థిక మంత్రి విదేశీ లావాదేవీలలో పెలితిని పూడ్చడానికి వచ్చే రెండేన్లలో 75 బిలియన్ల యు.ఎస్. డాలర్లు అవసరమవుతాయని ఆర్థిక మంత్రి అన్నారు. ఆయన ప్రకారం దానిని సాధించడానికి మూడు మార్గాలు మాత్రమే ఉన్నాయి – ఎఫ్.డి.ఐ., ఎఫ్.ఐ.ఐ., ఇ.సి.బి. దానిని బట్టి తెలిసిందేమిటంటే కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క ఆర్థిక సంస్కరణలు దేశ అవసరాలను తీర్చేవికాక, విదేశీయుల ఆజ్ఞ మేరకు తలపెడుతున్నవే. ప్రతి దేశం వారి సంస్కరణలను ప్రాంతీయ అవసరాల కనుగుణంగాను, తాము చేపట్టగలిగిన విధంగానూ ఉండేట్టు చూసుకోవాలి. వెతుక్కోవాలి. దేశాన్ని అతి వేగ అభివృద్ధి క్రమంలోకి తీసుకెళ్ళే అనుభవం బీజేపికి ఉన్నదని గతంలో నిరూపించాము, దానిని మరోసారి చేసి చూపే సామర్ధ్యం, నిబద్ధత మాకు ఉన్నది.

క్లుప్తంగా చెప్పాలంటే, దాని ప్రజా వ్యతిరేక విధానాల ద్వారా, కాంగ్రెస్ సమాజములోని రైతులకు, పేదలకు అపారమైన నష్టాన్ని కలిగించింది. మధ్య తరగతి వారి ఆశలు, ఆశయాలు చిన్నభిన్నమయ్యాయి. పట్టణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు చిక్కుల్లో పడ్డాయి, ఉద్యోగావకాశాలు, అభివృద్ధి అడుగంటాయి.

అందువలన బీజేపి కోరేది ఏమిటంటే,

- అధికారికంగా నిర్ణయించే పెట్రోలు, డీసల్ ధరల్లో పెంపును, గాసు సిలిండర్లలో పరిమితిని వెంటనే వెనక్కి తీసుకోవాలి.
- అన్నీ అత్యావసర వస్తువుల ధరలను అవసరమైన విధానాల మార్పు ద్వారా తగ్గించాలి.
- ఎం.ఎస్.పి. ని సూత్రం ప్రకారం 50% పెంచాలి.
- రైతులకు నికరమైన కనిష్ట ఆదాయం గారంటీ పథకాన్ని పున:ప్రారంభించండి.
- కరువు, సమయోచితంగా లేని వర్షాల వలన నష్టపోయిన రైతుల రుణాలు మాఫీ చేయాలి.
- వ్యవసాయ రుణాల మాఫీ పథకం క్రింద యోగ్యులన వారికి ఎవరికైతే లబ్ది లభించలేదో వారికి లబ్ది కలిగించండి.
- వెంటనే ఎరువుల ధరలను తగ్గించేందుకు చేర్యాలు తీసుకోవాలి.
- ఉపాది, వేతనం, సాంఘిక భద్రత ఎవరికైతే అందుబాటులో లేవో వారికి అవి కల్పించాలి.

ఈ కోరికలను నెరవేర్చకపోతే, యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక, అభివృద్ధి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీజేపి దేశవ్యాప్త పోరాటాన్ని చేపడుతుంది.

----------------------------------------